జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 2-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 297 పేజీలు: 4 వెల: రూ.7

# ఇవేమి రాతలు?

* మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న అగంతకులు
* మొన్న జలుమూరు.. నిన్న శ్రీకాకుళం
* రెచ్చగొట్టే రాతలపై పోలీస్ అధికారులు సీరియస్
* కఠిన చర్యలు తీసుకుంటామంటున్న పోలీసులు

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 1 (వార్త):** ఉగాది రోజున జలుమూరు మండలంలోని ఎలమంచిలి, కామేశ్వరిపేటలోని హిందూ దేవాలయాలపై అన్యమత ప్రచారాల రాతలు రాసిన సంఘటన మరువక ముందే శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో మరో ఘటన చోటు చేసుకుంది. ఓ చర్చి గోడలపై గుర్తు తెలియని వ్యక్తులు దేవుళ్ల పేర్లతో రాశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకే అగంతకులు ఇటువంటి రాతలు రాస్తున్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న నిందితులను తక్షణమే అదుపులోకి తీసుకొని కట్టడి చేయాలని జిల్లావాసులు కోరుతున్నారు. జలుమూరు మండలంలో ఆలయాల గోడలపై రెచ్చగొట్టే రాతలపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సీరియస్ అయ్యారు. ఎవరైతే గోడలపై పేర్లు రాశారో సమాచారం అందిస్తే రూ. 25,000 నగదు బహుమతి ఇస్తామని ఎస్పీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


రాతలు చెరిపివేస్తున్న సీఐ

## చర్చి గోడలపై హిందూ దేవుళ్ల పేర్లతో రాతలు

శ్రీకాకుళం నగరంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిపై హిందూ దేవుళ్ళ పేర్లను రాసి ఓ యువకుడు హల్చల్ సృష్టించాడు. మంగళవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో విద్యుత్ సరఫరాను తొలగించి చర్చి బయట, లోపల గోడలపై జై శ్రీరామ్ అంటూ రాతలు రాశాడు. యువకుడినీ చూసినా చర్చిలో ఉన్న కొందరు కేకలు వేయడంతో ఆ యువకుడు తన స్కూటీతో పారిపోయాడు. వెంటనే చర్చిలోని పెద్దలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చర్చిలోని సిసి ఫుటేజ్‌ను సేకరించారు. అనంతరం సిఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో గోడలపై ఉన్న పేర్లను తొలగించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

శ్రీకాకుళం నగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల దేవాలయాల భద్రతపై స్థానికులతో సీఐ ఈశ్వరరావు మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలిచ్చారు. జిల్లా వ్యాప్తంగా దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించిన మేరకు కొన్ని చోట్ల సమావేశాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఏ దేవాలయాలకు సీసీ కెమెరాలు లేవన్న దానిపై అడిగి తెలుసుకున్నారు. సున్నితమైన అంశాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. లేనిపోని అపోహలను సృష్టించవద్దన్నారు.

## ఆలయ గోడలపై రాసిన వారి వివరాలు చెబితే.. 25వేలు నగదు

* సమాచారం గోప్యంగా ఉంచుతాం
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి




జలుమూరు మండలంలో గతనెల 29న రాత్రి వివిధ ఆలయాల గోడలపై రాసిన రాతలకు సంబంధించిన వ్యక్తులు వివరాలు తెలియజేసిన వారికి రూ.25 వేలు నగదు పురస్కారాన్ని అందజేస్తామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాల గోడలపై రాసిన రాతలకు సంబంధించిన వ్యక్తులు వివరాలు తెలియజేసి ప్రజలు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. సమాచారాన్ని జిల్లా ఎస్పీ 6309990800, అదనపు ఎస్పీ క్రైమ్స్ 6309990803, శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ 6309990804, నరసన్నపేట సీఐ 6309990815, జలుమూరు ఎస్సై 6309990848, ఎస్బి సీఐ 6309990886 నంబర్లకు తెలియజేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు.



# తీరంలో.. ఘోరం

* సంద్రంలో మత్స్యకారులు గల్లంతు * బోటులో వేటకు వెళ్లిన నలుగురు మత్స్యకారులు * అలల తాకిడికి చిన్నకొత్తూరు సముద్ర తీరంలో బోటు బోల్తా * ఇద్దరు మత్స్యకారులు గల్లంతు * మరో ఇద్దరు ఈదుకుంటూ ఒడ్డుకు * హెలీకాప్టర్‌లో గాలింపు * ఘటనపై ఆరా తీసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు * మంచినీళ్లపేట గ్రామంలో విషాదం

**వజ్రపుకొత్తూరు/పలాస, ఏప్రిల్ 1(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం చిన్న కొత్తూరు సముద్ర తీరంలో మంగళవారం మత్స్యకారుల బోటు అలల తాకిడికి గురై బోల్తా పడింది. నలుగురు సముద్రంలో పడి పోగా ఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారు. మరో ఇద్దరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. గల్లంతైన మత్స్యకారులు వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటకు చెందిన బుంగ ధనరాజు (37), వంక కృష్ణ (46)గా పోలీసులు గుర్తించారు. బుంగ కోటేశ్వరరావు, చింతల రాజు సముద్రంలో ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. మంచినీళ్లపేట తీరం నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు ప్రాణాలతో బయట పడిన మత్స్యకారులు తెలిపారు. సమాచారం అందుకున్న మెరైన్, వజ్రపుకొత్తూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంచినీళ్లపేటకు చెందిన ఇద్దరు మత్స్యకారులు సముద్ర





వేటకు వెళ్లి గల్లంతయ్యారు. ఈ ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. కోస్టల్ డీజి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో ఫోన్‌లో మాట్లాడి కోస్టల్ గార్డ్, హెలీక్రాఫ్ట్‌లను విశాఖపట్నం నుంచి రప్పించి గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, గల్లంతైన మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. అలాగే, తీరానికి చేరిన మత్స్యకారులకు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గల్లంతైన వారి కుటుంబాలకు ప్రభుత్వ అండ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కోస్టల్ గార్డ్ బృందాలు, హెలికాప్టర్ సహాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అలాగే రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సైతం మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన ఇద్దరు మత్స్యకారులను ఒడ్డుకు చేర్చేందుకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## పెద్దపులి సంచారంపై కలకలం

**గార, ఏప్రిల్ 1(వార్త):** గార పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుందన్న వార్త భయాందోళన కలిగిస్తోంది. తోనంగి నుండి వెళ్తున్న ద్విచక్ర వాహనదారుల ఎదుట పులి ప్రత్యక్షమై, వారిని కాసేపు భయపెట్టిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గ్రామస్థులు, పోలీసులు, అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పులిని చూసిన వ్యక్తి భయంతో ఏం చేయాలో తోచక, ఒక్కసారిగా నిలిచిపోయినట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రలను అన్వేషిస్తున్నారు. అదే సమయంలో, గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో పులి కళ్లలా మెరుస్తూ కనిపించిందని చెబుతున్నారు. ఈ సంఘటనల కారణంగా రైతులు పొలాలకు వెళ్లడానికి భయపడుతున్నారు. జొన్న, మిరప, వరి పంటలు చేతికి రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పులి సంచారంపై అటవీ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో నిర్ధారణకు రావాల్సి ఉంది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, పులి జొన్న తోటలోకి వెళ్లిపోయిందని తెలిపారు. గార నుండి కొరిన్ వెళ్లే వాహనదారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి గారలో కనిపించింది పులా? లేక అడవి పిల్లా? అనేది తేలాల్సి ఉంది. అటవీశాఖ అధికారులు పాదముద్రలను పరిశీలించే పనిలో ఉన్నారు. ప్రాంతంలో పులి సంచరించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని వారు చెబుతున్నారు. దీంతో గ్రామస్తులు చూసింది పులి కాదనే అభిప్రాయం చాలామందిలో నెలకొంది.

## మందసలో జీడిబోర్డు ఏర్పాటుకు స్థల పరిశీలన

**మందస, ఏప్రిల్ 1(వార్త):** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నాల్లో భాగంగా మందసలో జీడిబోర్డు ఏర్పాటునకు ప్రయత్నాలు ముమ్మురం చేసింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా ప్రత్యేక కృషితో బోర్డును ఏర్పాటునకు సన్నహాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా భైరి సారంగపురం పంచాయతీ, మందస పంచాయతీలకు మధ్య ఉన్న పట్టు పరిశ్రమ భూములను ఎంఎల్ఏ శిరీషా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, మండల సర్వేయర్ బొడ్డపాటి బాబురావు, ఎంఆర్ఐ సవర చిన్నా రావు, టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, పీరికట్ల విఠల్ రావు, రట్టి లింగరాజు, రాజాన మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమానికి సంకేతం..పెన్షన్ల పంపిణీ

**- మంత్రి అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 1(వార్త):** ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పెరిగిన పింఛన్లు లబ్ధిదారులకు అందించడంతో పాటు, ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మంచి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి మండలం కిష్టుపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు లబ్ధిదారులకు పెరిగిన పింఛన్లను స్వయంగా అందజేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "ప్రతి నెలా ఒకటో తేదీ పేదల సంక్షేమానికి అంకితమైన రోజు. పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం," అని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెరిగిన పింఛన్లతో సంతోషం వ్యక్తం చేశారు. టెక్కలి నియోజకవర్గానికి ఇంటింటికి తాగునీటిని అందించేందుకు రూ.460 కోట్లు కేటాయించామని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం



కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2014 2019 మధ్య కాలంలో నిర్మించిన ఇళ్లకు నిధులు ఇవ్వకపోవడంతో, వాటిని చెల్లించుటకు ప్రస్తుత ప్రభుత్వం రూ.1,600 కోట్లు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుల రాజకీయం చేసినా, తాము అభివృద్ధినే నినాదంగా ఎంచుకుని ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా జూన్ నుండి రూ.20,000 ఇవ్వనున్నారని, అలాగే అమ్మకు వందనం పథకం కింద జూన్ నుంచే ప్రతి తల్లికి రూ.15,000 అందజేయనున్నట్లు తెలిపారు. 90 వేల మంది వితంతువులకు త్వరలో పెన్షన్లు అందజేయనున్నారని, రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో రూ.12,000 ఒకేసారి చెల్లించనున్నారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా రూ.50,000లను ఇంటి నిర్మాణం కోసం అందజేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి ఇంటిపై సౌరుపలకలు ఏర్పాటు చేసుకుని మిగులు విద్యుత్తును అమ్ముకునేలా అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కోటబొమ్మాళిలో 36 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించిందని, రీ-సర్వే ప్రక్రియలో భూమి కబడటం లేదని వచ్చిన ఫిర్యాదుల కారణంగా మళ్లీ రీ-సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యంతోనే ముందుకు సాగుతుందని, సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి నాయుడు, కింజరాపు హరిప్రసాద్, కోటబొమ్మాళి తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సంక్షేమ, రక్షణ కమిటీలు బలోపేతం కావాలి

**-కేసలి అప్పారావు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1(వార్త):** బాలల సంక్షేమం, రక్షణ విషయంలో గ్రామ ,వార్డ్ సంక్షేమం మరియు రక్షణ కమిటీలు కీలక పాత్ర పోషించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. జిల్లా లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలహక్కుల మిషన్ వాత్సల్య సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు తో ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ నెంబర్ : 1 మీద సమావేశంలో భాగంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ గ్రామ/ వార్డ్ లో జీవో ద్వారా ఏర్పాటు చేసిన 11 మంది తో కూడుకున్న కమిటీ క్షేత్ర స్థాయి లో బాలలు ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి,వివరాలు సేకరించి వాటిని పరిష్కరించే దిశగా అన్ని శాఖల సమన్వయం తో అడుగులు ముందుకు వేయడానికి కమిటీలు బలో పేతం కావాలని కోరారు. కమిటీ విధులు, విధా నాలు, బాధ్యతల మీద తరుచుగా శిక్షణా కార్యక్రమాలను, అవగాహన సదస్సులను మండల, జిల్లా స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. బాల కార్మికులు, భిక్షాటన లేకుండా,బాల్య వివాహాలు జరగకుండా, బడి బయట బాలలు లేకుండా, అనాథ, దివ్యాంగ పిల్లలకు చేయూత, బాలలపై అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, బాలల వలసలు నివా రణ, బాలల హక్కుల పరిరక్షణ కోసం వారి భద్రత కోసం నిరంతరం పర్యవేక్షణ చేసి బాలలకు కోసము రూపొందించబడిన చట్టాలను పథకాలను వారికి చెరువుగా ఉండే విధంగా చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని బాలల స్నేహ పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర,జిల్లా మరియు గ్రామ బాలల సంక్షేమ రక్షణ కమిటి లు పాటుపడాలని అందరికీ అవగాహన కల్పించాలని ముఖ్యంగా మహిళా సంరక్షణ కార్యదర్శి కీలక పాత్ర పోషించాలని అప్పారావు తెలిపారు.



అలాగే శ్రీకాకుళం బస్ స్టాండ్ లో గల తల్లిపాలు కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కృషి చేద్దాం

**-సీనియర్ రైతు నాయకుడు వై.కేశవరావు**

**మందస, ఏప్రిల్ 1(వార్త):** ఆంగ్లేయులు నెలకొల్పిన జమీందారీ వ్యవస్థ సాగించిన దౌర్జన్యాలకు, దోపిడ °లకు, పీడనలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అసువులు బాసిన మందసా అమరవీరుల త్యాగాలు వృధా కాలేదని, ఆనాడు వారి త్యాగాల వల్లే జమీం దారీ వ్యవస్థ రద్దయిందని, ఫ్యూడల్ దోపిడీలు తొలగి పోయాయని సీనియర్ రైతు నాయకుడు వై.కేశవరావు అన్నారు. వ్యవసాయ రంగం-ప్రభుత్వ విధానాలు అనే అంశంపై మందసలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామినాధన్ సిఫారసులు అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ నాయక త్వాన వున్న బిజెపి ప్రభుత్వం అందుకు భిన్నంగా మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే చట్టాలను తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కూడా ఆ బాటలోనే పయనిస్తుంది. ఈ చట్టాల రద్దు కోసం, స్వామినాధన్ సూచించిన సిటు



50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరల అమలుకు గ్యారంటీ చట్టం, రైతు రుణ మాఫీ చట్టం కోసం పోరాటానికి రైతు సంఘాలు సమాయత్తం అవుతు న్నాయి. రాబోయే రోజుల్లో ఈ చట్టాలను సాధించి, కార్పొరేట్ శక్తుల నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడటం నేడు మన ముందున్న ప్రధాన కర్తవ్యం. కర్తవ్యాన్ని పూర్తి చేయటం అమర వీరులకూ మనం అర్పించే నిజమైన నివాళి కాగలదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన రావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని బహుదానదితో అనుసంధానం చేయాలని, జీడి పంటకు మద్దతు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. మందసాలోని గోపాలసాగరాన్ని మినీ రిజర్వాయర్ గా నిర్మించడం ద్వారా మండలంలో సుమారు 3000 ఎకరాలకు నీళ్లు అందించవచ్చునని ఆయన అన్నారు ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటానికి రైతాంగమంతా కదలాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్పు ట్రస్ట్ అధ్యక్షుడు మట్ట ఖగేశ్వరరావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ టి.అజయ్ కుమార్, కొబ్బరి రైతు సంఘం నాయకుడు బి.లక్ష్మీనారాయణ, ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు అప్పారావు, సిఐటియు నాయకుడు ఎన్.గణపతి, రైతు సంఘం నాయకుడు మట్ట ధర్మా రావు, ఆర్.దిలీప్‌కుమార్, వడ్డీ గోపాల్, గణేష్ సాహు, టి.భాస్కరరావు, కె.బాలాజీ, బి.వాసుదేవరావు, పి.దే వేంద్ర తదితరులు పాల్గొన్నారు



## అధైర్య పడవద్దు.. ఆదుకుంటాం

**పోలాకి, ఏప్రిల్ 1(వార్త):** అధైర్య పడవద్దు..అన్ని విధాలుగా అండగా ఉంటామని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న వనిత మండలం పంచాయతీ, గజపతినగరం గ్రామానికి చెందిన దుంగ రాములమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.60,600ల ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేసిన చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని శాసనసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు,మెండ రాము, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూడు ఎక్స్ ప్రెస్ బస్సులను ప్రారంభించిన శిరీష

**పలాస, ఏప్రిల్ 1(వార్త):** పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మూడు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులు ప్రారంభించామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఈ బస్సు ల సౌకర్యం కల్పించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆర్టిసి డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన విభూది సూరిబాబు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 1(వార్త):** శ్రీకాకుళంలోని 31వ డివిజన్‌లో మంగళవారం టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి విభూతి సూరిబాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. దీంతో పెన్షన్‌దారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో సచివాలయం సిబ్బంది అబు కురేషి, కోమలి, పార్వతి పాల్గొన్నారు

## నేడు మందసలో గిరిజన, ప్రజాసంఘాల ర్యాలీ

**మందస, ఏప్రిల్ 1(వార్త):** మందసగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 2న ర్యాలీ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మన అందరం కలిసికట్టుగా పాల్గొనాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## శాంతినికేతన్ స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సభ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** ఇచ్ఛాపురంలోని శాంతినికేతన్ ఇంగ్లీషు మీడి యం స్కూల్ పదో తరగతి బ్యాచ్ కి సంబంధించి వీడ్కోలు సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ పబ్లిక్ పరీక్షలో చక్కగా చదివి బాగా రాసిన విద్యార్థులకు చదువు చెప్పిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఉద్దేశించి పదవ తరగతి తర్వాత పై చదువులు కూడా బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదగాలని మీ తల్లిదండ్రులకు స్కూళ్లకు మంచి పేరు తీసుకురావాలని మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని తెలియజేశారు. విద్యార్థులు వేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కేసి పూరి ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, శ్రీధర్, పద్మజ, శాంతి, యశోద, రోజా, జయలక్ష్మి, మీనా, స్నేహ, సరోజిని, రవి, ప్రమీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలికి పింఛను పంపిణీ

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** కిడ్నీ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న మహిళకు ఎన్టీఆర్ భరోసా పింఛను మంగళవారం నాడు 16 వవార్డు పరిధిలో అందివ్వడం జరిగింది. 16వ వార్డ్ పెద్ద దేవర వీధికి చెందిన ఉషా సాహుకు మూత్ర పిండాలు పాడైపోవడంతో విషయాన్ని వార్డ్ ప్రతినిధి నాగరాజ్ పాత్రో ద్వారా ఎమ్మెల్యే బెందాలం అశోక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తాజాగా ప్రభుత్వం ద్వారా ఆమెకు పింఛను మంజూరు కావడంతో వార్డ్ ప్రతినిధి నాగరాజ్ పాత్రో ,మున్సిపల్ కమిషనర్ ఎన్. రమేష్, సచివాలయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక తో కలిసి పదివేల రూపాయల పింఛను అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో వార్డ్ తెలుగుదేశం పార్టీ సభ్యులు లక్ష్మణ్ రవి, గౌడ రవికుమార్, శ్యాంసుందర్ యాదవ్, దట్టి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శి మన్మధ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# బెల్లుపడ యజ్ఞం శుభారట ఆవిష్కరణ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** బెల్లు పడలో ఈ నెల 19 నుండి 23 వరకు నిరవహిస్తున్న శ్రీ రామ తారక మంత్ర పంచ కుండాత్మక యజ్ఞం శుభారట ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు. వేద మంత్రోచరణ ల మద్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం యజ్ఞం బ్రోచర్ ను ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమన్వయం తో ప్రశాంతంగా యజ్ఞం నిర్వహించాలని కోరారు. చిన్న జియ్యర్ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



## సిల్లా మాస్టారుని పరామర్శించిన పూర్వ విద్యార్థులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1(వార్త):** అనారోగ్యంతో బాధపడుతున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిల్లా కుటుంబరావును పూర్వ విద్యార్థులు వారణాసి శాంతి, పార్నంది విజయకుమార్, అగూరి ఉమామహేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. మాస్టారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనకు ధైర్యం చెప్పారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 (వార్త) :** బోరుభద్ర గ్రామంలోని వినాయకుని ఆలయం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్డు దాటుతుండగా రొయ్యల వ్యాన్ ఢీకొట్టడంతో కాపుగోదాయవలస గ్రామానికి చెందిన నందిగాం కాళీ దుర్గాప్రసాద్(55) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు బోరుభద్ర పెట్రోల్ బంక్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి తరలించగా, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతబొమ్మాళి పోలీసులు తెలిపారు.

## మొక్కలు నాటిన కమిషనర్



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** స్థానిక మున్సిపల్ గాంధీ పార్కు లో కమిషనర్ ఎన్ రమేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిలక సంతు,శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, కుండల రాజేష్, దక్కాత విసు, దట్టి శంకర్,ఉప్పడ ఢిల్లీ,కిరణ్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు జాగిలంతో తనిఖీలు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** పోలీసు జాగిలం కెనైన్ తో అన్ని షాప్ లలో విస్తృత తనికీలు చేపట్టారు. టౌన్ ఎస్ ఐ ఎమ్. ముకుంద రావు ఆధ్వర్యంలో గంజాయి, వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా అనుమానాస్పద దుకాణాల లో తనిఖీ లు నిర్వహించారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం,ఏప్రిల్ 1(వార్త):** పెద్దపాడులోని కేంద్రీయ విద్యాలయంలో రెండు నుంచి ఆపై తరగతుల్లో ఖాళీగా ఉన్న మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలు కోరుకునే విద్యార్థులు ఈ నెల 2వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ప్రవేశ దరఖాస్తులు కేంద్రీయ విద్యాలయంలో లేదా వెబ్‌సైట్ నుండి పొందవచ్చు. మరిన్ని వివరాలకు విద్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఈ మేరకు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ పివి రమణమూర్తి ఒక ప్రకటన విడుదల చేశారు.

## పింఛను అందజేసిన నందివాడ

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 1(వార్త):** సరుబుజ్జిలి మండలం తెలికిపెంట గ్రామ పంచాయతీకి చెందిన బాడాన పొట్టెమ్మకి కొత్తగా వితంతు పెన్షన్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంగళవారం ఆమెకు పెన్షన్ల మంజూరు పత్రాన్ని, నగదును జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.



# అర్హులందరినీ పథకాల్లో భాగస్వామ్యం చేస్తాం

**-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**మెళియాపుట్టి, ఏప్రిల్ 1(వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా ఆయా పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలో గల చీపురుపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ పథకాలతో పాటు తక్కువ సమయంలో గ్రామాలలో ఎక్కువ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలతో పాటు వివిధ సంక్షేమ పథకాలను సైతం అందిస్తూ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నామన్నారు. చీపురుపల్లి నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక ఎస్ డి ఆర్ ఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. వెలుగు కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే తోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**మందస, ఏప్రిల్ 1(వార్త):** మహిళా స్వయం శక్తి సంఘ కుటుంబాలకు జీవనోపాదులను మెరుగు పరచడం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న లైవ్లీ హుడ్ క్రెడిట్ ప్లాన్ తయారీ గురించి ఎన్యూమరేటర్ల శిక్షణ ముగించి మహిళల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం క్రెడిట్ బడ్జెట్ బాధ్యతలును యువతకు అప్పగించినట్లు వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సవర కాంతమ్మ అధ్యక్షతన జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన తో పాటు విద్యావంతులైన మహిళల చేత మహిళల కొరకు ఈ ఏడాది మహిళలే తయారు చేసుకుంటున్న ప్రజాస్వామ్య మహిళా స్వయం శక్తి బడ్జెట్ గా ఉండాలని సూచించారు. ప్రాక్టికల్ గా చక్కగా అవగాహన పొంది గ్రామ సంఘం కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, సక్రమముగా పని చేసిన యువ మహిళా ఎన్యుమరేటర్ లను భవిష్యత్ లో కమ్యూనిటీ ఆడిటర్స్ గా శిక్షణ ఇచ్చి కొన్ని గ్రామ పంచాయతీల బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. అన్ని గ్రామాలలో కూడా మీ పరిధిలో గల ప్రతి సంఘాన్ని సమావేశపరిచి వారితో ఓపికగా చక్కగా మాట్లాడి కావలసిన సమాచారాన్ని రాబడుతూ, వారి కుటుంబానికి అవసరమైన క్రెడిట్ ప్లాన్ తయారయ్యే విధంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్లైన్ యాప్ లో ప్రతి కుటుంబం వివరాలను సాంకేతిక పరిజ్ఞానం తో సక్రమముగా నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ వీరంనాయుడు, మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, మండల సమాఖ్య కోశాధికారి విజయశ్రీతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, సంబంధిత వి.వో.ఏ.లు పాల్గొన్నారు.

# ఉద్యమాల వేగుచుక్క వీరగున్నమ్మ



**మందస, ఏప్రిల్ 1(వార్త):** ఉద్యమాలకు వీరగున్నమ్మ వేగుచుక్కని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని వీరగున్నమ్మపురం (గుడారిరాజమణి పురం) సమీపంలో గల వీరగున్నమ్మ విగ్రహం వద్ద వంశధార సాధన కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగింది. అమరవీరుల విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు కొర్ల హేమారావు చౌదరి అధ్యక్షతన వహించారు. సభను ఉద్దేశించి వంశధార సాధన కమిటీ ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకట్రావు మాట్లాడుతూ మందస కాల్పుల ఘటనగా చరిత్రకెక్కిన రాజపురం రైతుల పోరాటం జమీందారుల దోపిడీని ప్రతిఘటించి జాతీయోద్యమానికే దిశా నిర్దేశం చేసిందని కొనియాడారు. ముఖ్యఅతిథి తెలుగు సీమ కవులు కళాకారుల వేదిక జిల్లా నాయకుడు మామిడి కోదండ రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు దాటిపోయిన రైతాంగం సాగునీరు లేక రైతులు అనేక బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజపురం అమరవీరుల స్ఫూర్తితో తీవ్రమైన పోరాటాలు చేసినపుడే వంశధార కాలువ పొడిగింపు ద్వారా రైతాంగం సాగునీటి జలధారలు సాధించ గలదని అన్నారు. నల్ల హడ్డి మాట్లాడుతూ జమిందారి వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన గున్నమ్మతో పాటు గుంట చక్రపాణి, గుంట చిన్న నారాయణ (డబారు గ్రామం), కొర్ల చంద్రయ్య, కర్రి కలియాడు బ్రిటిష్ ముష్కరుల కాల్పులలో అమరత్వాన్ని పొందారన్నారు. దేశంలోనే రైతు ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన రాజపురం కాల్పులలోని అమరవీరులకు నివాళులర్పిస్తూ వంశధార జల పోరాటాన్ని విస్తృతం చేయాలన్నారు. డి.నారాయణరావు, దువ్వాడ దామోదర, భావన పురుషోత్తం, నరసింహనాత్సభత, పురుషోత్తంబెహరా, వాయిలపల్లి మాదవరావు తదితరులు మాట్లాడుతూ పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్నప్పుడే ఆ అమరవీరులకు మనమిచ్చిన ఘన నివాళి అవుతోందని అన్నారు.

### వీర గున్నమ్మ బాట అందరికీ ఆదర్శం

వీర గున్నమ్మ చూపిన బాట అందరికీ ఆదర్శమని పలువురు నాయకులు అన్నారు. మందస మండలం వీర గున్నమ్మపురం గ్రామంలో సర్పంచ్ కర్రి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తెలుగు మహిళల్లో ఒకరైన వీర గున్నమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాన బ్రిటీషర్లతో, జమీందారులతో పోరాటం చేసిన ఆమె.. బ్రిటిషర్ల తూటాలకు బలయ్యారన్నారు. ఆమెతోపాటు గుంట బుదియాడు, గొర్లే జగ్గయ్య, కర్రి కళియాడు, గుంట చిన నారాయణ పోలీసుల కాల్పుల్లో మృతిచెంది, జిల్లా రైతాంగ ఉద్యమాల చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందారు. కార్యక్రమంలో ఎంపీపీ దానయ్య, డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు జానకిరెడ్డి, జిల్లా కార్యదర్శి సూర్యారావు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు హరిక్రిష్ణ, అగ్నికుల క్షత్రియ జిల్లా అధ్యక్షుడు మడియా రామకృష్ణ, గుంపు జగదీష్, గున్నమ్మ అభిమానులు పాల్గొన్నారు.



# పశువుల దాహార్తి తీర్చే నీటి తొట్టెలకు భూమి పూజ



**నరసన్నపేట, ఏప్రిల్ 1(వార్త):** మూగజీవాలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్యను దృష్టిలో ఉంచుకుని, నరసన్నపేట మండ లంలోని తామరపల్లి పంచాయతీలో పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి మంగళవా రం ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నరసన్నపేట మండలానికి మొత్తం 16 నీటి తొట్టెలను మంజూరు చేశామని, వీటిని పశుసంవర్ధక శాఖ నిర్ణయించిన ప్రదేశాల్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్మిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం మండలం పెద్దపాడు గ్రామంలో కలెక్టర్ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసి, లబ్ధిదారులతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మరో 10 సీసీ కెమెరాల ఏర్పాటు

**-జాతీయ వార్త ఎఫెక్ట్**



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త): ఇటీవలి ఆలయాల్లో భద్రతా డొల్ల అనే జాతీయ వార్త కథనం పై పోలీసులు స్పందించారు. ఇచ్ఛాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 ఆలయాల్లో సి సి కెమెరా లు ఏర్పాటు చేశారు. ధర్మపురం, తులసి గాం ఆలయాల్లో ఏర్పాటు చేశారు. రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ రావు, మశాఖ పురం శివాలయం, బాలక్రిష్ణ పురం రాజేశ్వరి ఆలయం,తెలుకుంచి శివాలయం, కొఠారి పూర్ణేశ్వరి ఆలయం, కేదారి పురం కేదారి అమ్మవారి ఆలయం, బేనుగాని పేట అమ్మవారి ఆలయంలో సి సి కెమెరా లు ఏర్పాటు చేశారు.

# ఉపాధి హామీలో ఉత్తమ ఫలితాలు సాధించాం

**-కలెక్టరు జిల్లా స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 1(వార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో 2024-25 ఆర్ధిక సంవత్సరమునకు గాను రాష్ట్ర స్థాయిలో అనేక కాంపోనెంట్లలో జిల్లా ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో మొదటి మూడు స్థానాల్లో నిలిచి ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని జిల్లా కలెక్టరు జిల్లా స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. పోర్టల్ గణాంకాల ప్రకారం పల్లె పండగలో భాగంగా తారు, సిమ్మెంట్, మెటల్ రోడ్ల నిర్మాణము. సిమ్మెంట్ కాలువల నిర్మాణము, పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణము మొదలగు పనులు చేపట్టడము జరిగినది. రానున్న ఆర్థిక సంవత్సరము 2025 26 లలో "పంచ ప్రాధాన్యాలు" అనే భావనతో దిగువ పేర్కొన్న ఐదు అంశములపై ప్రధాన దృష్టి సాధించి, పనులను గుర్తించి వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడము జరిగినది. 1. పశువులకు నీటి తొట్టెలు 2. సేద్యపు నీటి కుంటలు 3.పంట కాలువలను పునరుద్ధరించడము 4. చెరువులు / కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడము. 5. దినసరి వేతనము రూ.307లు వచ్చే విధముగా చర్యలు తీసుకోవడం. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను ప్రణాళిక ప్రక్రియలో అంచనా విలువ రూ. 1499.03 కోట్ల రూపాయిల అంచనా విలువతో 41523 పనులను గుర్తించడమైనది. ఈ పనులలో భాగంగా గోశాల నిర్మాణము. సేద్యపు నీటి కుంటలు, సమతల, రింగు, కాంటూరు కందకాలు, కాలువలు. చెరువులు, పశువులకు నీటి తొట్టెలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, సోక్ పిట్స్. కంపోస్ట్ పిట్స్. చేపల చెరువులు, వరద కట్టలు, మట్టి రోడ్లు. భూ అభివృద్ధి పనులు, మినీ పెర్కొలేషన్ ట్యాంక్ లు, హౌసింగ్ 90 మేన్ డేస్ అమృత సరోవరాలు. కోనేరులు పుడిక తీత, పల్లె పుష్కరిణిలు మొదలగు గుర్తింపబడిన పనులు చేపట్టబడునని తెలియజేయడమైనది. సదరు పనులు ద్వారా వేతనదారులకు వేతన ఉపాధి, గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించగలుగుచున్నందుకు ఆనందంగా ఉంది. ఈ అవకాశాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు.

# సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలు అమోఘం

**-ఉద్యోగ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్**

**ఘనంగా సత్కరించిన ఎస్పీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం,ఏప్రిల్ 1(వార్త):** సుమారు 41సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి, మార్చి 31, సోమవరం నాడు ఉద్యోగ విరమణ పొందిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన పి.కృష్ణ మూర్తి ను జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు, మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి శాలువాలు, పూలదండలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రధానం చేసి పోలీసు అధికారులు సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకుని,కుటుంబంతో కంటే పోలీస్ శాఖ లోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు ప్రజల కొరకు పోలీస్ సేవలు అందించి,పదవి విరమణ పొందడం అదృష్టమని,పదవీ విరమణ పొందడం బాధగానే ఉంటుందని కానీ జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవి విరమణ పొందడం అనే అంశం సహజం అన్నారు.ఉద్యోగంలో చేరినప్పుడు మొదటి రోజు ఎలా సంతోషంగా ఉంటామో చివరి రోజున కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని తెలిపారు.పదవి విరమణ పొందిన తరువాత మీ కుటుంబ సభ్యులతో మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని, పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉండి మీ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటామని, మిగిలిన మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ డిఎస్పి ఎల్ శేషాద్రి, ఆర్ఎస్ఐ లు హరి నాద్, వెంకట రమణ క ఉన్నారు.

# పలాస మున్సిపాలిటీలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు



**పలాస, ఏప్రిల్ 1(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అయింది. పురపాలక శాఖ ప్రకటించిన వివరములు ప్రకారము ప్రైవేటు ఆస్తుల నుంచి 80.15 % పన్నులు అనగా రూ. 5.48 కోట్లు వసూలు అయినట్లు వెల్లడించారు. ఇది గత సంవత్సరం వసూళ్లతో పోల్చుకుంటే 10.50 % ఎక్కువ. అనగా సుమారు 2.00 కోట్ల రూపాయలు ఎక్కువగా వస్తులైంది. మొదటి నుంచి పన్నులు వసూళ్లకు సంబంధించి కమిషనర్ నడిపేన రామారావు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ శత శాతం పన్నులను వసూలు చేయాలని తమ సిబ్బందిని నిర్దేశించారు. పురపాలక సంఘంలో సచివాలయంల సిబ్బంది, మెప్మా కార్యాలయ ఇండోర్ అవుట్డోర్ సిబ్బందిని కూడా టాక్స్ కలెక్షన్ టీమ్స్ గా సచివాలయంలో వారీగా విభజించి రోజువారి లక్ష్యాలను నిర్దేశించారు. అదే రకంగా పన్ను బకాయిదారులను కూడా హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తు ఎరగాలని, పన్నులను చెల్లించుట ద్వారా పురపాలక సంఘ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోధించారు. నిజానికి శతశాతం పన్నులు వసూళ్లకు చేరువైనప్పటికీ కూడా గతంలో కేటీ రోడ్ విస్తరణ ఓల్డ్ ఎన్.హెచ్.5 రోడ్డు మరియు రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్ ఓ బి పనులలో సుమారు 280 ఆస్తులు పోవడం వలన ఆన్లైన్ రికార్డులలో వాటికి సంబంధించిన పన్నులు ప్రదర్శితమవుతున్నప్పటికీ వాటికి సంబంధించిన పన్ను వసూళ్లు చేయడానికి వీలు లేకుండా పోయిందని తెలిపారు . అదే సమయంలో రైట్ ఆఫ్ చేయడానికి కూడా సమయం చాలకపోవడం వలన పన్నులు వసూళ్లు శాతం ఆన్లైన్లో తక్కువ కనిపించిందని, వీటిని మినహాయించి నట్లయితే సుమారు 94.50% పన్నులు వసూలు అయి ఉండేది . ఇంకనూ షాపింగ్ కాంప్లెక్స్ యజమానులతో ముందుగానే సమావేశాన్ని ఏర్పాటు చేసి కోర్టు తీర్పులు నేపథ్యంలో పన్నులను చెల్లించవలసిందిగా సుతిమెత్తగా హెచ్చరిస్తూ వారి ద్వారా వసూలు చేశారు.

# హెల్త్ సూపర్వైజర్ సూర్యకళ పదవీ విరమణ..సన్మానం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 1(వార్త):** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని పేర్కొన్నారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ బాకి సూర్యకళ గత 36 ఏళ్లుగా వైద్య శాఖలో పనిచేసి పదవి విరమణ చేసిన సూర్యకళను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు పరిమళ నందిని మాట్లాడుతూ విధి నిర్వహణలో సూర్యకళ చేసిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. హెచ్ వి గా సూర్య కళ తనకు కేటాయించిన విధులు పట్ల నిబద్ధతతో పనిచేశారని సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించారు అన్నారు. సూర్యకళ ను, పుష్పగుచ్చం సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గోవిందరావు పిహెచ్ఎన్ రాజేశ్వరి, హెచ్ ఎస్ మోహన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్, శ్రీకాకుళం ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఎం ఎల్ హెచ్ పి లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వేసవి వేడి తగ్గాలంటే మొక్కలు నాటాలి

**పలాస, ఏప్రిల్ 1(వార్త):** వేసవి వేడి తగ్గాలన్న, వాతావరణ కాలుష్యం సమతుల్యం కావాలన్నా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. మంగళవారం పలాస మండలం కాంట్రాగడ ప్రాథమిక పాఠశాలలో బాదం, కదంబ ,చెర్రీ, ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను గ్రీన్ ఆర్మీ వారు నాటారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూ కాలుష్యాన్ని నివారించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మల్యాకుల గురునాధరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని, దీన్ని ఒక సబ్జెక్టుగా చేర్చి పిల్లలకు బోధించాలని కోరారు. ప్రతి పిల్లవాడి జన్మదిన రోజు స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ నాయకులు లోడగల కామేశ్వరరావు, అంగన్వాడి కన్యాకుమారి, విద్యార్థినీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హౌసింగ్ శాఖ ప్రగతిపై శిరీష సమీక్ష



**పలాస, ఏప్రిల్ 1(వార్త):** పలాస నియోజకవర్గంలోని హౌసింగ్ శాఖ పని విధానంపై స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఆమె కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ స్టేజిలు, కూటమి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన బిల్లులు తదితర అంశాలపై ఆరా తీశారు. ఇంటి స్థలముండి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మొదటి ఫేజ్ లో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నది. అందులో అర్హులెంతమంది ఉన్నారనే అంశాలను అడిగారు.ఈ కార్యక్రమలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు, హౌసింగ్ ఈఈ నరసింగరావు, డీఈ వి. వి. సత్యవతి, మందస, వజ్రపు కొత్తూరు, పలాస రూరల్, పలాస అర్బన్ ఏఈలు దినేష్, సాయికిరణ్, మణికంఠ, రాజ్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**పలాస, ఏప్రిల్ 1(వార్త):** వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపా లిటీ 27వ వార్డ్ వద్ద ట్రాలీ రిక్షా యూనియన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సీతమ్మ తల్లి సంబరం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌతు శిరిష, పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీ 3వ వార్డ్ లో జయరామచంద్ర పురంలో నూతనంగా మంజురైన దట్టి వరలక్ష్మి కిడ్నీ పేషెంట్ కు 10,000 రూపాయలు పెన్షన్ అందించిన పలాస ఎమ్మెల్యే, పలాస మండలం పెదంచల గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో జరిగిన నీటి తొట్టెలు నిర్మాణ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల ముఖ్య నాయకులుపలాస మున్సిపాలిటీ 4వ వార్డు శాంతినగర్లో 34 ఇల్లు కి ఇంటి పన్ను కట్టించి వారికి ఇంటి హక్కును కల్పిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, అభిమా నులు, తెలుగు తమ్ముళ్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




**పలాస, ఏప్రిల్ 1(వార్త):** మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చి గత ప్రభుత్వం పని చేయించిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మరల పాత విధానం ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలని ఆలోచిస్తున్నదని, ఈ విధానానికి వ్యతిరే కంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, మున్సిపల్ యూనియన్ నాయకులు యస్ వెంకటి, బి కుర్మారావు. సి హెచ్ మురగన్, యం రవి తదితరులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ ఏజెన్సీల దోపిడీకి గురి చేయాలని చూస్తే పోరాటం ఉధృతం చేస్తామని, మరో సమ్మెకు కూడా సిద్ధమేనని హెచ్చరించారు. గత సమ్మె కాలంలోలోని ఒప్పందాలు అమలు చేయాలని, చనిపోయిన, రిటైర్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ రమేష్,బాలకృష్ణ, తిరుపతి, శంకర్, కిషోర్, సీతమ్మ, గులాబీ, శకుంతల, సావిత్రి, తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546